


**రూ.50 వేల కంటే ఎక్కువ తరలిస్తే సీజ్**

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
గురువారం | 21 మార్చి, 2024 | పేజీలు : 05

# ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన కౌన్సిలర్





**ప్రజాపక్షం/ రామకృష్ణాపూర్ :** మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ భగత్ సింగ్ నగర్ లోని ఎకరం భూమిని పట్టణానికి చెందిన 7 వార్డు కౌన్సిలర్ కబ్జాకు గురి చేశారు. హట్స్ ఏరియాలోని సర్వే నెంబర్ 7లో గల ప్రభుత్వ భూమి కబ్జా విషయంలో అధికార పార్టీ నాయకుడే తెర వెనకుండి తతంగమంతా నడిపిస్తున్నాడని తెలుస్తుంది. గత ప్రభుత్వంలో అధికారంలో ఉన్న నాయకుడు ప్రభుత్వం మారగానే మళ్లీ పార్టీ మారి ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తెర ముందు తమ్ముడిని నిలిపి తెరవ వెనక 7 వార్డు కౌన్సిలర్ తతంగమంతా నడిపిస్తున్నట్లు పట్టణ వాసులు విమర్శిస్తున్నారు. ప్రస్తుతం కబ్జాకు గురైన భూమిలో కాలనీ వాసులు చెత్త వేసేందుకు ఉపయోగించినట్లు తెలుపుతున్నారు. కానీ ఆ స్థలం మాదే అంటూ ఒక పేపర్ సృష్టించి రౌడీలను మోహరించి స్థలాన్ని కబ్జా చేస్తున్నారని, రాత్రికి రాత్రి జేసిబిలు పెట్టి భూమిని చదును చేసి కంచ వేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు. కాగా భగత్ సింగ్ నగర్ హట్స్ ఏరియాలోని సులభ్ కాంప్లెక్స్ సమీపంలో సుమారు రెండు ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైంది. కబ్జాకు గురవుతున్న భూమి పక్కనే గతంలో ప్రభుత్వ అధికారులు ఈ భూమి ప్రభుత్వ భూమి అని సూచిక బోర్డును సైతం ఏర్పాటు చేశారు. 21వ వార్డులో కబ్జాకు గురైన స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని, మిగతా వార్డుల్లో సైతం ప్రభుత్వ భూమిని రక్షించేందుకు కంచెలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వభూములు కబ్జాచేస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఏ పార్టీ నాయకులైనా సరే ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే గుర్తించి తగిన గుణపాఠం చెప్పాలని స్థానిక చెన్నూర్ ఎంఎల్ఏ వివేక్ వెంకటస్వామిని పుర ప్రజలు కోరుతున్నారు.

**ప్రభుత్వ భూమి కబ్జా అవుతున్న సమాచారం తెలిసిన పట్టించుకోని తహసీల్దార్**

కబ్జాకు గురైన విషయం తెలిసినా తహసీల్దార్ చంద్రశేఖర్ ఇటు వైపు తొంగిచూడటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సామాన్య ప్రజలు చిన్న పాటి నిర్మాణాలు చేసుకుంటే వెంటనే స్పందించి వాటిని తొలగించి ప్రభుత్వ భూమిని సూచిక బోర్డు పెట్టడం జరుగుతుంది కానీ ఇక్కడ అధికార పార్టీ కౌన్సిలర్ అయినందుకు అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**ప్రభుత్వ భూమి కబ్జా చేసింది నిజమే..**
**21 వార్డు కౌన్సిలర్ పార్వతి విజయ**

భగత్ సింగ్ నగర్ హట్స్ ఏరియా ప్రాంతంలోని సర్వే నెంబర్ 7లో గల ప్రభుత్వ భూమిలో ఓపెన్ జిమ్, చిల్డ్రన్ పార్క్ కోసం ఏర్పాటు చేసిన స్థలాన్ని ఏడవ వార్డ్ కౌన్సిలర్ పోలం సత్యనారాయణ సోదరుడు కబ్జా చేస్తున్నాడని తెలిసిందని అన్నారు. భూ కబ్జా విషయం మందమర్రి తహసీల్దార్ చంద్రశేఖర్‌కు, స్థానిక ఎంఎల్ఏ వివేక్ వెంకటస్వామికి సమచారం అందించామని తెలిపారు.

## పిల్లల ఆరోగ్య స్థితిగతులపై ప్రత్యేక దృష్టి




### అదనపు కలెక్టర్ రాహుల్

**ప్రజాపక్షం/ మంచిర్యాల ప్రతినిధి :** జిల్లాలోని అంగన్‌వాడి కేంద్రాల పరిధిలోని పిల్లల ఆరోగ్య స్థితిగతులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా స్త్రీ, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమశాఖ అధికారి కె. చిన్నయ్యతో కలిసి అంగన్‌వాడి సూపర్‌వైజర్లు, టీచర్లు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్‌వాడి కేంద్రాల పరిధిలో పిల్లల ఆరోగ్య స్థితిగతులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఆరోగ్యలక్ష్మి పథకంలో భాగంగా పిల్లలు, గర్భిణులు, కిశోర బాలికలకు పౌష్టికాహారాన్ని సకాలంలో అందించాలని తెలిపారు. 3 సంల లోపు పిల్లలకు అవసరమైన బియ్యం, పప్పులు, గ్రుడ్లు వారి ఇంటికి అందించేందుకు చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని తెలిపారు. అంగన్‌వాడి కేంద్రాల పరిధిలో గర్భం దాల్చిన మహిళలు తమ వివరాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో నమోదు చేసుకోవడంతో పాటు వారి ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షిస్తూ సమయానుసారంగా అవసరమైన పరీక్షలు చేయించుకునేలా వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. అంగన్‌వాడి కేంద్రంలో ప్రతి రోజు పిల్లలకు ఆహారం అందించే సమయంలో ఫొటోలు తీసుకొని ఆన్లైన్లో నమోదు చేయాలని, పిల్లలు కథల పుస్తకాలు, పాటలు, గ్రూప్ యాక్టివిటిస్‌ల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని తెలిపారు. పిల్లల 4 నెలల పురోగతి నివేదికలు రూపొందించాలని, జిల్లాలోని అంగన్వాడీల వారిగా చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించి 25 అంగన్‌వాడి కేంద్రాలను ఆదర్శ అంగన్‌వాడి కేంద్రాలుగా మార్చడం జరుగుతుందని, అయా కేంద్రాలకు అవసరమైన సదుపాయాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల ప్రాజెక్టుకు తరువాయి 3లో

## న్యూట్రిషన్, హెల్తీఫుడ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** ఇంట్లోనే తయారు చేసుకున్న హెల్తీ, న్యూట్రిషన్ ఫుడ్‌కు అందరూ ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. బయట దొరికే జంక్ ఫుడ్‌ను తీసుకోవడం వల్ల అధిక అనర్థాలు ఉంటాయని తెలిపారు. బుధవారం కరీంనగర్‌లోని రెవెన్యూ గార్డెన్‌లో మహిళా శిశు సంక్షేమశాఖ ఆద్వర్యంలో పోషన్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా మగవారికి వంటల పోటీలు నిర్వహించారు. దీనికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా హాజరై వంటకాలను రుచి చూశారు. ఈ సంధర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫాస్ట్‌గా లభించే ఫాస్ట్ ఫుడ్‌ను ఎక్కువగా తీసుకోవద్దని, వాటి వల్ల చాలా అనర్థాలు, ఆరోగ్య సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. ఇంట్లోనే హెల్తీ ఫుడ్ న్యూట్రిషన్ ఫుడ్‌ను తయారు చేసుకుని తినాలని సూచించారు. సాంప్రదాయ వంటకాలపై అధిక దృష్టి సారించాలని, వాటితోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ మహిళలు పోషకాహారాన్ని ఎక్కువగా తీసుకోవాలని, కూరగాయలు, ఆకుకూరలతో పాటు బలవర్ధకమైన ఆహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని తెలిపారు. వంటల పోటీల్లో కొత్తపల్లి సెక్టార్ పరిధిలోని ఆసిఫ్‌నగర్4 అంగన్‌వాడీ సెంటర్‌కు ప్రథమ బహుమతి లభించింది. సురేష్ వెన్నెల దంపతులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అరుణ, అంగన్‌వాడీ టీచర్ మెంగాని పద్మలకు జిల్లా కలెక్టర్ బహుమతి అందజేశారు. దీంతో పాటు పలువురికి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులు బహుమతులు అందించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, చైర్మన్ ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత,డీఈవో జనార్ధన్‌రావు, పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ నాగరాజు, కరీంనగర్ రూరల్ సిడిపివో సబిత, అర్బన్ సిడిపివో



లక్ష్మి నారాయణ, గంగాధర సిడిపివో కస్తూరి తదితరులున్నారు.

**పిచ్చుకలను అందరూ సంరక్షించాలి**

కాలానుగుణంగా వాతావరణంలో వస్తున్న మార్పులతో పిచ్చుకలు రోజు రోజుకూ అంతరించిపోతున్నాయని, వాటిని అందరం కలిసి సంరక్షించుకుందామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. బుధవారం ప్రపంచ పిచ్చుకల దినోత్సవం పురస్కరించుకుని కరీంనగర్ ఫిలిం భవన్‌లో విద్యాశాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు తమ ఇండ్లలోకి వచ్చే పిచ్చుకలను కాపాడాలని పేర్కొన్నారు. ఎండాకాలం నేపథ్యంలో వాటికి గూడు తయారు చేసి మంచినీల్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. వాటిని సంరక్షించుకుంటేనే మానవ మనుగడ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్బంగా రైటర్ కుశ్వంత్ సింగ్ ఘటనను ఉదాహరించారు. ఆయన పిచ్చుకల సంరక్షణకు తీసుకున్న చర్యలను పాఠశాలల్లో విద్యార్థులకు క్లాస్‌లు ఏర్పాటు చేసి వివరించాలని సూచించారు. జిల్లాలోని వివిధ ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు తరువాయి 3లో

## అధికారికి ఘనంగా సన్మానం



ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ ప్రతినిధి : బెల్లంపల్లి ఏరియా గోలేటి సివిల్ డిపార్ట్మెంట్‌కి బదిలీ పై వచ్చిన అధికారి షేక్ మదీనా భాష సివిల్ (ఎస్ ఇ)ని బుధవారం ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఎస్ తిరుపతి, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భయ్యా మొగిలి, ఆర్గనైజింగ్ సెక్రటరీ జగ్గయ్య, ఆనంద్, సివిల్ డిపార్ట్మెంట్ ఫిట్ సెక్రెటరీ గడ్డం రమేష్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ అజ్మీర గణేష్, ఏఐటియుసి నాయకులు యుగంధర్, రవి, సురేష్, కోరి పుట్ట అంజయ్య, నాడెం రవి, రాచర్ల రమేష్‌లు గోలేటి జీఎం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగినది.

## నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ అందజేత



ప్రజాపక్షం/ ఖానాపూర్ : అన్ని దానాల్లో కంటే విద్యా దానం గొప్పదని భావించి,గత ప్రభుత్వంలో మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు కృష్ణంరాజు,ఖానాపూర్ శాఖ గ్రంథాలయంలో గ్రూప్స్ పోటీలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగులకు స్టడీ మెటీరియల్ అందజేశారు.బుధవారం స్థానిక లైబ్రరీలో జరిగిన ఒక కార్యక్రమంలో, కృష్ణంరాజు పలువురు నిరుద్యోగ యువతీ యువకులకు,ఈ స్టడీ మెటీరియల్ అందజేశారు.ఈ కార్యక్రమంలో,తోట సత్యం, రాకేష్, బొమ్మెన,నవీన్,శశిధర్, శాఖ గ్రంథాలయ అధికారి వృత్తి,పలువురు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ ఇన్‌చార్జిగా రాచకొండ సాగర్



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : ఆదిలాబాద్ పార్లమెంటు ఇన్చార్జిగా నియమించిన రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు శ్రీధర్ కి నిర్మల్ ఎమ్మెల్యే బీజేఎల్పి నేత మహేష్ కి రాష్ట్ర నాయకత్వానికి జిల్లా పార్టీ మిత్రులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ రాచకొండ సాగర్ మాట్లాడుతు ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని నియోజకవర్గంలో అత్యధిక మెజర్టీ కొరకు ప్రతి పల్లెకు బస్తీ సంపర్క్ చేస్తూ బిజెపి గెలుపునకు కృషి చేయడం జరుగుతుందని అదేవిధంగా బస్తీ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో ప్రతి గ్రామంలోని ఎస్సీ కాలనీలలో కార్నర్ మీటింగ్ లు ఏర్పాటు చేసి నరేంద్రమోదీ యస్సీలకు చేసిన పథకాలు,కార్యక్రమాలను దళిత సమాజానికి వివరించడం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి ప్రచారం చేసి ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఎక్కువ ఓట్లు బీజేపీకి పడే విధంగా కార్యకర్తలు కృషి చేస్తునని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులు యువకులు మహిళలు వివిధ రంగాలకు చెందిన గొప్ప వ్యక్తులను,కుల సంఘాల నాయకులను వ్యక్తిగతంగా కలిసి మోడీకి మద్దతు ఇవ్వాల్సిందిగా వారికి విజ్ఞప్తి చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానాన్ని నరేంద్రమోడీ కి కానుకగా ఇస్తామని పేర్కొనడం జరుగుతుంది.

## పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



ప్రజాపక్షం/ముత్తారం: పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డి ఎల్ పి ఓ శంకర్ అన్నారు. మంథని మండలంలోని లక్కేపూర్, కాకర్లపల్లి, సూరయ్యపల్లి గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తుండగా పర్యవేక్షించడానికి బుధవారం ఆకస్మికంగా వచ్చి పారిశుద్ధ్య పనుల తీరును తనిఖీ చేశారు. గ్రామంలోని పరిసరాలు, మురుగు కాలువలు, పారిశుద్ధ్య పనుల గురించి క్షేత్రస్థాయిలో తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో పన్నులు వసూలు చేయాలని సూచించారు. అనంతరం గ్రామ పంచాయతీ రికార్డులు తనిఖీ చేశారు. రోడ్లపై చెత్తాచెదారం లేకుండా చూడాలన్నారు. మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని ఆదేశించారు. ఎండాకాలంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఆయన వెంట ఎంపీ ఓ అరిఫ్ హుస్సేన్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్ల తదితరులు ఉన్నారు.

# మహిళ హక్కులకు ఉద్యమించండి

ప్రగతిశీల మహిళ సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మి




ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : మార్చి 1 నుండి 30 వరకు ర్యాలీలు,సభలు, సదస్సులు జరపాలని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం రోజున నిర్మల్ జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభ జరిగింది.ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కె.లక్ష్మి మాట్లాడుతూ, అంతర్జాతీయ మహిళా దినం అంటే సంబరాలు, ఉత్సవాలు జరుపుకోవడం కాదు.ముగ్గుల పోటీలు,ఆటలపోటీలు నిర్వహించుకోవడం అంత కంటే కాదు అన్నారు. బిజెపి అధికారానికి వచ్చిన తర్వాత మహిళలపై పురుషాధిపత్యాన్నీ,కుటుంబ హింసనూ,అణిచివేతను సనాతన హిందూ సంస్కృతిలో గొప్పదిగా బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిస్టులు చూపుతున్నారు. పరువు హత్యల ను సమర్ధించే సంస్కృతిని పెంచి పోషిస్తున్నారు. మహిళలకు రక్షణగా వున్న 498 ఏ లాంటి చట్టాలను నీరుగారుస్తున్నారు. ఎక్కువ మంది పిల్లల్ని కనాలనీ,కుటుంబాలకు, పురుషులకు సేవచేయడమే హిందూ సాంప్రదాయ అంటూ ఎగ్రవీగే బీజేపీ మతోన్మాదం చర్యలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముత్తవ్వ, గంగామణి ఎస్.లక్ష్మి ,రేష్మ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్, రేషన్ కిట్ల పంపిణీ



ప్రజాపక్షం/కాగజ్ నగర్ : కాగజ్ నగర్ పట్టణంలోని దారుల్ అన్సార్ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం మైనార్టీ ఫంక్షన్ హాల్‌లో ట్రస్టు సభ్యులు రంజాన్, రేషన్ కిట్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాగజ్ నగర్ ప్రధాన కార్యదర్శి ముఖఖం అహ్మద్ మాట్లాడుతూ రంజాన్ నుంచి 18 మంది వాలంటీర్లు వివిధ వార్డుల్లో సర్వే నిర్వహించారని, బుధవారం ఫజర్ నమాజ్ అనంతరం 170 మందికి 500 రూపాయల నగదుతో పాటు బియ్యం, రేషన్ కిట్‌లను అందజేశామని, వృద్ధ మహిళలకు, వితంతువులకు రేషన్ కిట్లతో పాటు 200 రూపాయలు అందజేశామని. రంజాన్ సందర్భంగా ముస్లింలకు 36,000 రూపాయల విలువైన 1 లక్ష రేషన్ కిట్లు, 1 లక్ష రూపాయలు నగదు పంపిణీ చేశామని తెలిపారు. ట్రస్ట్ జాయింట్ సెక్రటరీ హాఫీజ్ రియాజ్ తన తరపున 20 రేషన్ కిట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి అబ్దుల్ రహీం మల్నాస్, ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ షాకీర్, సభ్యులు అబ్దుల్ ముఖీమ్, ముస్తయిద్ అలీ, నసీర్, తయ్యబ్ బిన్ ఈసా, అబ్దుల్ సత్తార్, అఫ్రోజ్, షానవాజ్, అవేజ్, షాదాబ్, నదీమ్, ఫర్హాన్ అమీర్, అజ్మాఫ్, ఫరీద్,తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

స్త్రీ, శిశు సంక్షేమ శాఖ జిల్లా వెల్ఫేర్ అధికారి సబిత



ప్రజాపక్షం/ ఇచ్చోడ : ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా వెల్ఫేర్ అధికారి సబిత అన్నారు. బుధవారం మండలంలోని గేర్జం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ్ నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు పోషణ పక్వాడ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతల్లో పోషకాహార లోపం తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషక విలువలు కల్గిన ఆహారాన్ని అందిస్తుందని చెప్పారు. చాలా మంది మహిళలు రక్తహీనతతో బాధ పడుతున్నారని, దీనిని అధిగమించడానికి మన చుట్టూ ఉండే ఆకు కూరలు, మునగ, ఊసిరి, జొన్నలు, సజ్జలు, ఇతర చిరు ధాన్యాలు తినాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ మిల్కా, సీడీపీవో నాంపెల్లి సౌందర్య, సూపర్ వైజర్ ఉమారాణి, సీహెచ్‌వో బ్రహ్మానం దం రెడ్డి, ఏఎన్ఎం కమల, ఆశ వర్కర్లు లావణ్య, ఐకేపీ సీసీ మాధవ్, యశోధ, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహార ధాన్యాలపై అవగాహన

ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాలలో పోషక ఆహార చిరుధాన్యాలపై గర్భిణీలు, బాలింతలకు సూపర్‌వైజర్ ప్రతిభ బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ ప్రతిభ మాట్లాడుతూ స్థానికంగా లభించే పోషక విలువలతో కూడిన చిరు ధాన్యాలైన కొర్రలు, సామలు, అరికెలు, ఊదలు, అండుకొర్రలు ప్రతి రోజు తినే ఆహారంలో తీసుకోవాలని అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు ఇందిరా, రమాదేవి, మంజుల, రాధ, ప్రమీల, రాజ కళ, భాగ్య, గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆలయ వార్షికోత్సవం



ప్రజాపక్షం/బోథ్ : బోథ్ మండలం కౌఠ(బి) గ్రా మంలో బుధవారం శ్రీ శబరిమాత ఆలయ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జా దవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సద్గురు శబరి మాత అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే తో పాటు ఖానాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి భూక్యా జా న్సన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ శబరి మాత దివ్య ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని బోథ్ నియోజకవర్గ ప్రజలు దైవ మార్గంలో నడవాలని ప్రతి ఒక్కరు భక్తి భావనలతో మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నగదు పట్టివేత



ప్రజాపక్షం/కాసిపేట : కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని చొప్పరపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద ఆధారాలు లేకుండా తరలిస్తున్న నగదును పట్టుకున్నట్లు మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సిఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కాసిపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించగా మంచిర్యాలకు చెందిన శ్రీధర్ రూ.1,50లక్షలు, ఆసిఫాబాద్‌కు చెందిన సోమయ్య రూ.1,20 లక్షల నగదు సీజ్ చేసినట్లు తెలిపారు.

## బదిలీపై వెళుతున్న గని మేనేజర్‌కు సన్మానం



ప్రజాపక్షం/కాసిపేట : మందమర్రి సింగరేణి ఏరియా కాసిపేట 1గని మేనేజర్ అల్లావుద్దీన్ బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా గుర్తింపు కార్మిక సంఘం (ఏఐటియుసి) ఆధ్వర్యంలో కార్మికులు శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. అనంతరం యూనియన్ నాయకులు మాట్లాడుతూ గని మేనేజర్ కార్మికుల, యూనియన్ నాయకులతో కలివిడిగా ఉండి నిర్దేశత ఉత్పత్తి లక్ష్యసాధనకు కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కార్మికులు తదితరులు ఉన్నారు.

## స్వచ్ఛతకు ప్రతి ఒక్కరు సహకరించాలి



ప్రజాపక్షం/సిర్పూర్ టి : స్వచ్ఛతకు ప్రతి ఒక్కరు సహకరించాలని, పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యంగా ఉండవచ్చని ఎంపిడిఒ సత్యనారాయణ అన్నారు. బుధవారం సిర్పూర్ టి మండల కేంద్రంలో ఎపిఒ చంద్రయ్య, ఇజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వర్ తో కలిసి ఇంటింటికి వెళ్లి మరుగు దొడ్ల లబ్ధిదారుల వివరాల ప్రకారం (ఐహెచ్‌హెచ్‌ఎల్) తనిఖీలు చేసి లబ్ధిదారులు నిర్మాణం చేసిన మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మరుగు దొడ్ల నిర్మాణం చేపట్టాలని, బహిరంగ మల విసర్జనతో వ్యాధులు వ్యాప్తి చెందుతాయని, మరుగు దొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు అందిస్తుందని తెలిపారు.

# ఆంజనేయస్వామి ఆలయానికి భూమిపూజ

### పాల్గొన్న జెడ్పి చైర్ పర్సన్, ఎంఎల్ఎ, ఎంఎల్సి



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధిః** జగిత్యాల పట్టణంలోని 12వ వార్డు ఉప్పరిపేట్‌లో శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయం భూమిపూజ, శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమాన్ని వార్డు ప్రజలు నాయకులు భక్తి శ్రద్ధలతో బుధవారం నిర్వహించారు. భూమి పూజ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా పరిషత్ అధ్యక్షురాలు దావ వసంతసురేష్, ఎంఎల్ఎ సంజయ్‌కుమార్, పట్టభద్రుల ఎంఎల్‌సి తాటిపర్తి జీవన్‌రెడ్డి , కాంగ్రెస్ నాయకులు అల్లాల రమేష్‌రావు, కౌన్సిలర్ నక్క జీవన్, బొల్లి శేఖర్, శంకర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు

# ఉష వ్యాఖ్యలు అర్ధరహితం

### బిఎస్‌పిని ఎవరూ ఖాళీ చేయలేరు

### బిఎస్‌పి జిల్లా అధ్యక్షుడు రాజనర్సయ్య



**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** పెద్దపల్లి జిల్లాలో బీఎస్పీ నాయకులు అందరు ఖాళీ అయ్యారని దాసరి ఉష చేసిన వాఖ్యాలు అర్ధరహితమని, ఆమె వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇరికిల్ల రాజనర్సయ్య తెలిపారు. బీఎస్పీ జిల్లా కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీతో ప్రజల్లో గుర్తింపు పొందిన ఉష కన్నతల్లి లాంటి పార్టీపై అసత్య ప్రచారం చేయడం సరికాదన్నారు. పార్టీని మోసం చేసిన ఉషకు రాబోయె రోజుల్లో రాజకియ జివితం ఉండుదన్నారు. ఉష కోసం నిజాయితిగా బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు పనిచేసారని గుర్తు చేశారు. ఇకపై బీఎస్పీపై అసత్య ప్రచారం చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఆడ్వైజర్ పేగ నరేష్, ప్రధాన కార్యదర్శి మమిడిపల్లి కాంతయ్య, అర్గనైజింగ్ సెక్రటరి నక్క తిరుపతి, చిప్పకుర్తి శంకర్, జిల్లా మహిళ కో కన్వినర్ కెవిల్ అనిత, పెద్దపల్లి నియెజకవర్గ అధ్యక్షులు బోంకురి దుర్గయ్య, ఉపాధ్యక్షులు నర్ల గొపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్, పెద్దపల్లి టౌన్ అధ్యక్షులు రామిళ్ళ శారద, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు, నాయకులు బొంకూరి సాగర్, కల్వల శ్రీను, బోంకురి అన్వేష్, గాజుల సుజిత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలి

**ప్రజాపక్షం/ముత్తారం :** రానున్న పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని మంథని సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. ముత్తారం పోలీస్ స్టేషన్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ, ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు కలిసి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేం దుకు ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. ఎన్నికల కోడ్ అమలులో



ఉన్నందున 50వేల లోపు మించి నగదు తీసుకెళ్లరాదని, అదేవిధంగా సరైన సమాచారం లేకుండా ఇతర వస్తువులను కూడా తరలించరాదని అని న్నారు. ఒకవేళ తీసుకెళ్తూ పట్టుబడితే సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా సోషల్ మీడియాలో ఒక వ్యక్తిగానీ, పార్టీలను గానీ విమర్శించుకుంటూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని, తద్వారా సైబర్ మోసాలకు గురికాకుం డా ఉండవచ్చని, సైబర్ నేరాల విషయంలో ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధిః** జగిత్యాల జిల్లా కథలాపూర్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తు అనారోగ్యంతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ షేక్ హబీబ్ కుటుంబానికి జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ బుధవారం జిల్లా ప్రధాన కార్యాలయంలో పోలీస్ భద్రత పథకం కింద మంజూర్ కాబడిన 8 లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. హబీబ్ కుటుంబానికి పోలీస్ శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తు వారి కుటుంబానికి భరోసా కల్పిస్తామన్నారు. ఏఎస్పీ శివం ఉపాధ్యాయ బి సెక్షణ్ సూపరిండెంట్ నయీం పాల్గొన్నారు.

# ఉచిత దంత వైద్య శిబిరంకు అపూర్వ స్పందన

**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** మనిషి సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా ఉండాలంటే తరచూ దంత వైద్య పరీక్షలు చేసుకోవాలని సిర్పూర్ కాగజ్ నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో తెలంగాణ డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మణిదీప్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ఇండియన్ పబ్లిక్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ మాటేటి కృష్ణప్రియ తో కలిసి దంత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అంతకుముందు ఎమ్మెల్యే జ్యోతి వెలిగించి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు.మనిషి జీవితంలో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలంటే దంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ముఖ్యంగా చిన్నారులకు చిరుతిళ్ళు అలవాట్లు అధికంగా ఉంటాయి ,కాబట్టి తల్లిదండ్రులు దంతాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అలాగే తల్లిదండ్రులు సైతం నోటి వ్యాధులు తలెత్తకుండా ఉండాలంటే తరచు



దంత వైద్య పరీక్షలు చేసుకోవాలని కోరారు. డైరెక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ ఇండియన్ పబ్లిక్ పాఠశాల పూర్వ విద్యార్థి అయిన మణిదీప్ ఈ పాఠశాలను ఎంపిక చేసుకుని ఇక్కడ ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, కౌన్సిలర్ దున్నపోతుల రాజయ్య, టి డి ఎస్ ఏ ఉపాధ్యక్షురాలు డాక్టర్ శ్రీజ గజవెల్లి,దంత వైద్యురాలు మహాలక్ష్మి, డాక్టర్ విగ్నేష్ , సుల్తానాబాద్ మండలం ప్రజలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్య స్థితిగతులపై ప్రత్యేక దృష్టి

(మొదటిపేజీ తరువాయి)

చెందిన అంగన్వాడీ కేంద్రాలు పురోగతిలో ముందుండే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన హాజీపూర్ మండలం వేంపల్లి గ్రామానికి చెందిన అంగన్‌వాడి టీచర్ అరుణకు ప్రశంసా పత్రం అందజేశారు. జిల్లాలోని అంగన్‌వాడి కేంద్రాల పని తీరును పరిశీలించేందుకు ప్రత్యేక బృందాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని, అంగన్‌వాడి అధికారులు, టీచర్లు, సిబ్బంది తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు సిడిపిఒ విజయలక్ష్మి, అంగన్‌వాడి కేంద్రాల సూపర్‌వైజర్లు, టీచర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# న్యూట్రిషన్, హెల్తీఫుడ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

పిచ్చుకల గూడు ఏర్పాటు చేయడం, ఆహారం, నీటి సౌకర్యం కల్పించే అంశంతో పాటు డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వీటిని కలెక్టర్ ఆసక్తిగా తిలకించి అభినందించారు. ప్రతిభ చూపిన వారికి కలెక్టర్ బహుమతులు ప్రధానం చేశారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఎఫ్ఓ బాలమణి, డీఈవో జనార్ధన్ రావు, జిల్లా సైన్స్ అధికారి చాడ జైపాల్ రెడ్డి, సెక్టోరల్ అధికారి అశోక్ రెడ్డి, మండల విద్యాధికారి మధుసూధనాచారి, న్యాయ నిర్ణేతలుగా గాజుల రవీందర్, సరిత తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు టివిఎస్ మోపెడ్‌ల పంపిణీ

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** గ్రోమర్ బ్రాండ్ ఎరువులకు ప్రసిద్ధి చెందిన కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఇటీవల ముగిసిన గ్రోమోర్ రైతు సంబరాల్లో భాగంగా రైతులకు మోపెడ్‌ల పంపిణీని నిర్వహించారు. స్లాబ్‌ఆధారిత పథకం, కంపెనీ యొక్క ప్రసిద్ధ ఎరువుల గ్రేడ్‌లు గ్రోమోర్ 20.20.0.13 మరియు పారమ్‌ఫోస్‌లను కొనుగోలు చేసిన తర్వాత రైతులకు లక్కీ డ్రా ద్వారా బహుమతి ఇవ్వడానికి రూపకల్పన చేశారు. చందపల్లి లో జరిగిన సమావేశంలో 8 మంది రైతులకి టీవీఎస్ మోపెడ్స్ ని కంపెనీ సీనియర్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర రెడ్డి అందించారు. కార్యక్రమంలో సీనియర్




అసోసియేట్ వీపీ, శ్రీ పి భాస్కర రెడ్డి, సీనియర్ జోనల్ మేనేజర్ సజన్ కుమార్ , ఏపీ, తెలంగాణ బ్రాండింగ్ మేనేజర్‌తో కలిసి మాట్లాడుతూ నాణ్యమైన వ్యవసాయ ఇన్‌పుట్‌లు, పంట సలహాలు,ఇతర సేవలను అందించడం ద్వారా తెలంగాణ రైతాంగానికి సేవ చేయగలుగుతున్నందుకు కోరమాండల్ గర్వపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కుమార్ , సీనియర్ జోనల్ మేనేజర్ సజన్‌కుమార్, సీనియర్ మేనేజర్ ప్రియతం స్వామి, డాక్టర్ సుధాకర్ రెడ్డి, సీనియర్ అగ్రానమిస్ట్ వినోద్ ,జిల్లా మేనేజర్లు రాహుల్, రాజేష్, సురేష్,ఇందులో ఫర్టిలైజర్స్ డీలర్లు ఓం సాయి సురేష్, వరప్రసాద్, రవి శ్రీనివాస్ , మల్లేష్ , పృథ్వీ రైతులు, పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ కాలనీలో తాగునీటి సమస్యపై సమీక్ష

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ మున్సిపాలిటీ,డబుల్ బెడ్ రూమ్ కాలనీలో,తాగునీటి సమస్యపై బుధవారం నిర్మల్ జిల్లా



అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సమీక్షించారు.కాలనీలోని బోరు మోటార్లు,నీటి పంపులను పరిశీలించారు. కాగ ప్రస్తుతం ఉన్న నీటి ఎద్దటి ని దృష్టిలో పెట్టుకొని,మున్సిపాలిటీ నుంచి వాటర్ ట్యాంకర్ల ద్వారా,మంచినీటి సరఫరా చేస్తున్నామని,మున్సిపల్ చైర్మన్ రాజుర సత్య అధికారులకు వివరించారు.నీటి సమస్య తీర్చేందుకు అధికారులు తగు చర్య తీసుకుంటామని, తెలిపారు.కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ కావాలి సంతోష్, కౌన్సిలర్లు కిషోర్ నాయక్,కమిషనర్ మనోహర్,డి.ఈ సంతోష్ జాదవ్ ఆర్ ఎండీఈ ఆశోక్ కుమార్,బిడబ్ల్యు మల్లారెడ్డి, మిషన్ భగీరథ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు లోకేశ్వరంలో పసుపు ఉత్పత్తిపై అవగాహన

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** మండలకేంద్రంలోని రైతు వేదికలో గురువారం రోజున ఖరీఫ్ సీజన్ కోసం రైతులకు అవగాహన కార్యక్రమం చేయడానికి కమ్మర్పల్లి శాస్త్రవేత్త మహేందర్,వ్యవసాయ అధికారులు ఉద్యవన శాఖ అధికారులు సలహాలు,సూచనలు రైతులకు వేచే పంట విత్తనాల ఎంపిక పై శిక్షన ఇవ్వడం జరుగుతుందని,మండలంలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

# కుష్టువ్యాధి నివారణపై అవగాహన

**ప్రజాపక్షం/ వాంకిడి :** కుష్టు వ్యాధి నివారణపై ఆరోగ్య శాఖ అధికారి రవిదాస్ వివిధ గ్రామాలలో బుధ



వారం అవగాహన సదస్సు నిర్వహించారు. కుష్టు వ్యాధి లక్షణాలు, వాటి నివారణ చర్యలపై మండలంలోని పాఠాగూడ, లింబారావుగూడ, లక్ష్మింపూర్ కోపగూడ, వెల్గి, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం మండలంలోని వెల్గి ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి, పాఠశాల పిల్లలకు కుష్టు వ్యాధి లక్షణలు, వ్యాధి వల్ల వచ్చే దుష్పరినామాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, కనక మారు, ఉపాధ్యాయులు, ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జెడ్పి చైర్మన్

**ప్రజాపక్షం/ముత్తారం :** మంథని మున్సిపల్ పరిధిలోని గంగపూరిలో ఏగొలపు రాజేశ్వరి ఇటీవలే మరణించగా బుధవారం మృతురాలి



దశదినకర్మ నిర్వహించగా పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు కార్యక్రమానికి హాజరై మృతురాలి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని ఓదార్చారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పట్టు వస్త్రాలు సమర్పించిన డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి

**ప్రజాపక్షం / ధర్మపురి :** ప్రసిద్ద పుణ్యక్షేత్రం ధర్మపురిలో ప్రారంభమైన శ్రీ లక్ష్మి నృసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో గురువారం ముఫ్వురు స్వాములు కళ్యాణ మహోత్సవం జరగనుండగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి కళ్యాణానికి బుధవారం పట్టు వస్త్రాలను సమర్పించారు. స్వామి వారి ప్రధానాలయం శ్రీ యోగానంద నృసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలనంతరం శ్రీకాంత్‌రెడ్డి దంపతులు పట్టువస్త్రాలను అర్చకులకు అందించారు.

## ఈటలకు జన్మదిన శుభకాంక్షలు తెలిపిన జెడ్‌పిటిసి



**ప్రజాపక్షం/జమ్మికుంట:** మాజీ మంత్రి ఈటల రాజేందర్ జన్మదినం సంధర్భంగా జమ్మికుంట జడ్జిటిసి శ్రీరాంశ్యామ్ షామీర్‌పేటలోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి నుంచి అత్యధిక మెజార్టీతో ఈటల రాజేందర్ గెలుపు తధ్యమయ్యిందన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావు, జమ్మికుంట గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ ఎర్రం రాజు సురేందర్ రాజ్, ఇల్లందకుంట మండల పార్టీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, ఇనగాల రత్నాకర్, బొంతల అమరేందర్, జక్కుల రమేష్, బుర్ర కరుణాకర్, అరవింద్, దేశని రజనీకాంత్ తదితరులున్నారు.

## పెగడపల్లి రాజన్న ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



**ప్రజాపక్షం/పెగడపల్లి :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోని స్వయంభూ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన ఆలయ నూతన పాలకవర్గం ఎంపిటిసి బొమ్మెన జమున స్వామి, మాజీ సర్పంచ్ మెరుగు శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ ఐలేని విద్యాసాగర్ రావు ఆద్వర్యంలో ఆలయ ప్రాంగణంలో అధ్యక్షులుగా ఒరుగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గొల్లపల్లి రామచంద్రం, ఉపాధ్యక్షులుగా కట్ల శ్రీనివాస్, గర్వందుల శేఖర్ గౌడ్, కోశాధికారిగా భోగ గోపీకృష్ణ, సంయుక్త కార్యదర్శిగా మాదారపు కిషన్ రావు, ప్రచార కార్యదర్శులుగా మాసూరి పార్థసారధి, జక్కుల మల్లేశం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సంధర్భంగా నూతన పాలకవర్గం సభ్యులను ఆలయ పూజారి గుండి వినయ్ శర్మ ఆశీర్వచనం అందజేశారు. పాత పాలక మండలి సభ్యులు, నూతన కమిటీకి బాధ్యతలు అప్పగించారు. పాత కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూమాడి రంగారెడ్డి, బైర పోచయ్యతో పాటు కమిటీ సభ్యులను అన్నదాత గంగుల కొమురెల్లి, యజ్ఞశాల దాత జాల తిరుపతిరెడ్డి, కాటం నర్సింహారెడ్డిలను ఆలయ కమిటీ పాలకవర్గం శాలువాలతో ఘనంగా సత్కరించి స్వామి వారి చిత్రపటం అందజేసి సేవలను కొనియాడారు.

## ఆలయ కమిటీ చైర్మన్‌కు సన్మానం

**ప్రజాపక్షం/పెగడపల్లి :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ కమిటీ నూతన చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఒరుగల శ్రీనివాస్‌ను మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో బుధవారం శాలువాతో సత్కరించి సన్మానించారు. మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్, ఉపాధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోగూరి సతీష్ రెడ్డి, బండారి శ్రీనివాస్, సంది మల్లారెడ్డి, మండల నాయకులు కడారి తిరుపతి, తోట మల్లేశం, మద్దెల సుధీర్, కట్ల సత్తయ్య, దేశెట్టి లక్ష్మీరాజం, పటేల్ సత్యనారాయణ రెడ్డి, సుంకర రవి, తౌటు గంగాధర్, చెట్ల కిషన్, చాట్ల ప్రశాంత్, వడ్లూరి ప్రవీణ్ కుమార్, ఎడ్ల శ్యామ్ సుందర్ రెడ్డి, చెవుల శేఖర్, తదితరున్నారు.

# పెట్రోల్‌బంక్‌లో ఘరానా మోసం!

### పెట్రోల్‌లో నీరు వాహనదారులు షాక్



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** ఎల్లారెడ్డిపేట మండలంగొల్లపల్లిలోని ఓ పెట్రోల్‌బంక్‌లో పెట్రోల్‌కు బదులు నీరు రావడంతో వాహనదారులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. అప్పదే నింపుకున్న పెట్రోల్ పోసుకుని వాహనం ఇబ్బందులకు గురవ్వడంతో కాస్తా విషయం బండారం బట్టబయలైంది.తీరా మెకానిక్‌ను సంప్రదింపులు చేయడంతో పెట్రోల్ సమస్య ఉండవచ్చనే అనుమానంతో చూసేసరికి పెట్రోల్ తక్కువ నీరు ఎక్కువగా ఉండటంతో వాహనాలు చెడిపోతాయని భాధితులు బంక్ యజమానిని పెట్రోల్ బంక్‌లో పనిచేస్తున్న సిబ్బందితో వాగ్వాదం జరిగింది,కల్తీ పెట్రోల్ పోయడం వలన వాహనాలు చెడిపోతాయని హెచ్చరించారు.వివరాల్లోకి వెళితే మండలంలోని బొప్పాపూర్ లో ఉన్న భారత్‌ఆయిల్ బంక్‌లో గుండారం గ్రామానికి చెందిన వాహనదారులు ఆందోళనకు గురయ్యారు.200 పెట్రోలు కొట్టించుకుంటే ఇంటికి వెళ్ళే సరికి వాహనం ఆగిపోయిందని వాహనదారుడు వాపోయారు.భారత్ బంక్‌లో తరచుగా వాటర్‌తో కూడిన పెట్రోలు వస్తుందని దీని వలన వాహనాలు పాడవుతున్నాయని సదరు యజమాని,బంక్ పై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.సివిల్ సప్లై,తూనికలు,కొలతలు పెట్రోలును పరిక్షించి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు బండారిబాల్‌రెడ్డి,రాజునాయక్ కోరారు.

## దర్జాగా అక్రమ మట్టి దందా.. పట్టించుకోని అధికారులు..



**ప్రజాపక్షం / మల్లాపూర్ :** ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టేలా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ రవాణా చేస్తే అడ్డుకోవాల్సిన సంబందిత అధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తుండడంతో గ్రామాల్లో అక్రమంగా మట్టి దందా మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా నడుస్తుంది. మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో ప్రతినిత్యం అక్రమంగా మట్టి దందా కొనసాగుతున్న అధికారులకు పిర్యాదు అందుతున తూతూ మంత్రంగా వ్యవహరిస్తు చేతులు దులుపుకుంటున్నారు. చిన్నపాటి గుట్టలు చెరువుల నుండి జెసిబి సహయంతో మట్టిని కొల్లగొడుతూ తమ చీకటి వ్యాపారాన్ని బహిరంగంగానే కొనసాగిస్తున్నారు. ఇదంతా దృష్టిసారించాల్సిన అధికారులు పిర్యాదులు అందాకే చర్యలు తీసుకుంటాం లేకుంటే అంతే సంగతి అన్న తీరుతో విధుల పట్ల నిర్లక్ష్యంగా పని చేస్తున్నారు. ఇలా అక్రమ వ్యాపారాలపై పిర్యాదు చేసిన వ్యక్తులకు పేర్లను కొందరు కిందిస్థాయి సిబ్బంది లీక్ చేస్తుండడంతో వారికి బెదిరింపు కాల్స్ వచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయనడంలో ఆశ్చర్యం లేకపోలేదు. ఇసుక అక్రమ వ్యాపారంపై కొరడా ఝులిపిస్తున్న అక్రమ మట్టి వ్యాపారంపై దృష్టి సారించకపోవడం ఎన్నో అనుమానాలకు తెరలేపుతుంది. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేలా వ్యవహరిస్తున్న మట్టి వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని పలువురు బహాటంగానే కోరుతున్నారు.

## సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలిక పాఠశాలలో భద్రతేదీ?



**ప్రజాపక్షం/జమ్మికుంట :** మండలంలోని గంద్రపల్లిలో నిబంధనలకు విరుద్దంగా ఉన్న సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల బిల్డింగ్ ఓనర్‌తో పాటు సంబంధిత అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని, వేడి నీళ్లు పడి గాయపడిన ఇద్దరు విధ్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని పిడిఎస్‌యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడుడు అంగిడి కుమార్ డిమాండ్ చేశారు. పాఠశాలను సందర్శించి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. పూర్తిగా భవనం నిబంధనలకు విరుద్దంగా ఉండడం వల్ల విధ్యార్థులకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. వర్షం నీరు రావడంతో దుర్వాసన వచ్చి విధ్యార్థులు అనారోగ్యాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. వంట గది నుంచి భోజనం తినే క్రమంలో విధ్యార్థులు వెళ్లే మార్గంలో ఎండ తీవ్రత వల్ల విధ్యార్థులకు వడదెబ్బ తాకే అవకాశముందన్నారు. విధ్యార్థుల సంఖ్యకనుగుణంగా క్యాటరింగ్ సిబ్బందిని భర్తీ చేయాలని, మరుగుదొడ్లను పెంచాలన్నారు. విద్యుత్ తీగలు కింద వేలాడుతూ ఉండగా కరెంటు షాక్ ప్రమాదం పొంచి ఉందన్నారు. సిసి కెమెరాలకు మరమ్మత్తులు చేయాలన్నారు. వెంటనే అన్ని మౌలిక వసతులు ఉన్న భవనానికి మార్చాలని, సొంత భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. పిడిఎస్‌యు నాయకులు గుజ్జుల అశోక్ తదితరులున్నారు.

## తానూ నాయక్ స్ఫూర్తితో గిరిజన వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

### గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమా సాహెబ్

**ప్రజాపక్షం/కరీంనగర్ :** రాజ్యాంగంలోని గిరిజన హక్కులను కాపాడుకుంటూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ కామ్రేడ్ తానూ నాయక్ స్ఫూర్తితో ఉద్యమించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమా సాహెబ్ పిలుపునిచ్చారు. తానూ నాయక్ 74వ వర్ధంతిని కరీంనగర్‌లో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్బంగా భీమా సాహెబ్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం దేశానికే ఆదర్శమన్నారు. జన గామ ప్రాంతంలో ఆంధ్ర మహాసభ నాయకత్వంలో కమ్యూనిస్టులు రాక ముందే ఆ ప్రాంతంలో దొరలు భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా లంబాడి గిరిజనులు పోరాడారని గుర్తు చేశారు. కమ్యూనిస్టుల అండతో విసునూరు రామచంద్రారెడ్డి దొరల ఆగడాలపై వీరోచితంగా పోరాడడంలో తానూనాయక్ ఆరుగురు అన్నదమ్ములు కీలక పాత్ర పోషించారన్నారు. పటేల్ సైన్యాలు పారిపోయిన దొరలను వెంటబెట్టుకుని తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న వేలాది మంది పోరాట వీరులను చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మతాలు, కులాలు, ప్రాంతాలకు అతీతంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని నేడు బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు వక్రీకరించి ఓట్ల రాజకీయానికి పాల్పడుతున్నారని విమర్శించారు. నాయకులు ప్రకాష్ నాయక్, వంశీ నాయక్, సురేష్ కృష్ణ, నవీన్, రాహుల్, రమేష్, రాజు, కిరణ్, సురేష్ తదితరులున్నారు.



## గాయపడిన వ్యక్తిని అసుపత్రికి తరలించిన వొడితెల ప్రణవ్



**ప్రజాపక్షం/హుజురాబాద్ :** హుజురాబాద్ మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన దక్షిణామూర్తి వ్యాపార నిమిత్తం హుజురాబాద్‌కు వచ్చి తన స్వంత గ్రామమైన తుమ్మపల్లికి బైక్‌పై వెళుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు బైక్ పై నుండి కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. అదే సమయంలో అటుగా వెళ్తున్న హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితెల ప్రణవ్ తన వాహనం ఆపి గాయపడిన వ్యక్తి వద్దకు వచ్చాడు. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులకు ఫోన్ చేసి గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి పంపిస్తున్నామని, మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## సీతారామచంద్ర స్వామి హుండీ ఆదాయం లెక్కింపు



**ప్రజాపక్షం/ఇల్లందకుంట :** శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఇల్లందకుంట హుండీ లెక్కింపును బుధవారం చేపట్టారు. 13 హుండీల ద్వారా మొత్తంగా రూ.4, 04,434 ఆదాయం వచ్చింది. దేవాదాయ శాఖ పరిశీలకులు పి.సత్యనారాయణ ఆద్వర్యంలో శ్రీరామ సేవా సమితి వారిచే హుండీ లెక్కింపు నిర్వహించారు. కార్యక్రమంలో కార్య నిర్వహణాధికారి కందుల సుధాకర్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో ఓటర్లకు అవగాహన



**ప్రజాపక్షం/పెగడపల్లి :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ఆద్వర్యంలో విధ్యార్థులచే స్వీప్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు ఓటు యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తూ ఓటు హక్కు విలువ గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోడల స్కూల్ ప్రిన్సిపాల్ సుంకరి రవి, వైస్ ప్రిన్సిపాల్ మనోజ్, ఉపాధ్యాయులు, విధ్యార్థులు, ఓటర్లు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబాలకు ఎంపిపి ఆర్థిక సాయం

**ప్రజాక్షం/ఇల్లందకుంట:** బుజునూరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఎడ్ల వెంకటరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి వారి కుమారులైన శివోత్తమరెడ్డి కృష్ణారెడ్డిలకు రూ.5వేల ఆర్థిక సహాయాన్ని సరిగొమ్ముల పావని వెంకటేష అందించారు. ఈ కార్యక్రమంలో పున్నం బుచ్చి రాజిరెడ్డి, ఎక్కటి మధుసూధన్ రెడ్డి, పున్నం వెంకటేశ్వర్ రెడ్డి, తెడ్ల బాబు, సరిగొమ్ముల స్వామి, బూషవేని మల్లయ్య, ఐరెడ్డి రాజు, బూర్గుల ఐలు, జగన్ తదితరులున్నారు.



# వైభవంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రజాపక్షం / ధర్మపురి : సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం, జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహస్వామి శ్రీ వెంకటేశ్వర స్వామివారల బ్రహ్మోత్సవాలు(జాతర) బుధవారం వైభవంగా ప్రారంభం అయ్యాయి. ఈ జాతర ఉత్సవాలు ఈ నెల 20 నుండి ఏప్రిల్ ఒకటి వరకు 13 రోజుల పాటు జరగనున్నాయి. ఉత్సవాల ప్రారంభ వేడుకగా సాంప్రదాయబద్ధంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, కమిటీ సభ్యులు, అర్చకులు బ్రహ్మోత్సవాల కార్యక్రమాల నిర్వాహకులైన యాజ్ఞికులు కందాలై పురుషోత్తమచార్యులు స్వగృహంకు మేళతాళాలతో వెళ్లి జాతర కృతువు నిర్వహించాల్సిందిగా కోరుతూ పట్టువస్త్రాలు అందించి దేవస్థానానికి తోలుకుని వచ్చారు. అనంతరం బ్రహ్మోత్సవాల ప్రారంభ కార్యక్రమంగా అంకురార్పణ, కలశ పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళలోస్వామివారిని పల్లకీ సేవలో చింతామణి చెరువు కట్టపైకి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దేవస్థాన ఈవో సంకటాల శ్రీనివాస్, ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్ తదితరులు అమ్మవారికి పుట్ట బంగారాన్ని తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, జెడ్పిటిసి బత్తిని అరుణ, ఆలయ కమిటీ సభ్యులు ముత్తినేని మల్లేశం, బాదినేని సత్యనారాయణ, రాందేని మొగిలి, దాసరి పురుషోత్తం, ఎదులాపురం మహేందర్, రాపర్తి సాయికిరణ్, స్థంభంకాడి గణేష్, పసుపునూటి శ్రీకాంత్, మాదాసు మల్లేష్, లసెట్టి సుజాత, నేదూమురి శ్రీధర్, కొమురెల్లి పవన్ కుమార్, నాయకులు ఎస్. దినేష్, వేముల రాజు, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





### నేడు స్వామివారి కళ్యాణ మహోత్సవం

ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహుని బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రధాన ఘట్టమైన శ్రీ యోగానంద, శ్రీ ఉగ్ర నరసింహ స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం గురువారం సాయంత్రం దేవస్థాన అవరణలోని శేషప్ప కళావేదికపై అత్యంత వైభవంగా జరగనుంది. ఈ వేడుక కోసం శేషప్ప కళావేదికపై అత్యంత దేదీప్యమానంగా అందంగా అలంకరిస్తున్నారు. లోక కళ్యాణార్థం ఏటా నిర్వహించే ఈ కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది భక్తులు తరలిరానున్నారు. దీని కోసం దేవస్థానం, మున్సిపల్, పోలీసు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పక్షాన స్వామి వారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలను జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా తీసుకురానున్నారు.

## బిజిగిరి షరీఫ్ దర్గాలో మాజీ మంత్రి ఈటల జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/జమ్మికుంట : జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ గ్రామంలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి దర్గాలో మాజీ మంత్రి ఈటల రాజేందర్ జన్మదినం సంధర్భంగా బుధవారం ముస్లిం మైనార్టీ నాయకులు, మతగురుఉ మౌలానా యాసీన్‌లు దర్గాలోని సమాధులకు చాదర్లు సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మైనార్టీ నాయకుడు మహమ్మద్ నసీరొద్దీన్ మాట్లాడుతూ ఈటల రాజేందర్ ఆయురారోగ్యంగా ఉండి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో గెలవాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మొహమ్మద్ నసీరుద్దీన్, మహమ్మద్ అహ్మద్, మహమ్మద్ యాకూబ్, మొహమ్మద్ హబీబ్ తదితరులున్నారు.



## సీనియర్ సిటిజన్లకు కలెక్టర్ షేక్ యాస్మీన్ భాషా భరోసా

ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి: చివరి మజిలీలలో అవస్థలు ఎదుర్కోంటూ అనారోగ్యంతో ఆర్థికంగా శారీరకంగా ఇబ్బందులు పడుతున్నారని పెంచి పెద్ద చేసి జీవితాన్ని ప్రసాదించిన వారిపై కనికరం లేకుండా ప్రవరిస్తున్నారని , కొట్టి వారిని ఇంట్లోంచి బయటకు పంపించే హృదయ విదారక సంఘటనలు ఉన్నాయని తరచుగా జిల్లా కేంద్రంలో ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో వయోవృద్ధులు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ బాషాకు తమ గోడు వినిపిస్తు వినతిపత్రాలు సమర్పిస్తున్నారు. అందుకు కలెక్టర్ వెంటనే స్పందిస్తు వృద్ధుల సంరక్షణ పోషణ చట్టం కింద సత్వరం చర్యలు తీసుకోవాలని ట్రిబ్యూనల్ కోరుట్ల చైర్మన్‌లు అయినా రెవెన్యూ డివిజన్ అధికారులకు ఆదేశాలిస్తు ఆ వయోవృద్ధులకు కలెక్టర్ భరోసా కల్పిస్తున్నమన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 80 ఏళ్లు దాటిన వయోధికులకు ఇంటి నుంచే ఓటు వేసే సౌకర్యం కలెక్టర్ యాస్మీన్ బాషా నూటి నూరు శాతం పకడ్బందీగా అమలు చేశారు జిల్లాలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు నిరాధారణకు వేధింపులకు గురవుతున్న వయోవృద్ధ సహాయార్థం జిల్లా కేంద్రంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాల ఆవరణలో కలెక్టర్ అనుమతినిచ్చిన ఒక శిథిలావస్థకు చేరిన గదిని ఎంఎల్ఎ సంజయ్‌కుమార్ సహకారంతో అసోసియేషన్ ప్రతినిధుల ఆర్థిక సహాకారంతో ఆ గదిని మరమ్మత్తులు చేయించుకొని తగు ఫర్నీచర్ ను సమకూర్చు కొని సీనియర్ సీటిజన్లకు సేవలు , కౌన్సిలింగ్ కేంద్రంగా వినియోగిస్తున్నారు ఈ కేంద్రంలోనే కాకా డివిజన్, మండల గ్రామ కేంద్రాల్లో వయోధికులకు అవగాహన సదస్సులు ఓటు హక్కు వినియోగం తదితర సామాజిక రుగ్మతలపై అవగాహన సదస్సులు తరచుగా నిర్వహిస్తున్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం రోజు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ బాషా, ఎంఎల్ఎ సంజయ్‌కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత, అడిషనల్ కలెక్టర్లు లత, దివాకర్‌ల చేతుల మీదుగా జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్‌తో పాటు అసోయేషన్ ప్రతినిధులు, అవార్డులు, సన్మానాలు పొందారు



### కేసులు సత్వరం పరిష్కరిస్తాం : ఆర్‌డిఒ

జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ భాషా ఆధ్వర్యంలో వయోవృద్ధుల కేసులను సత్వరమే పరిష్కరిస్తున్నామని ఫైనల్ తీర్పు పాటించని వారికి మూడు నెలల జైలు శిక్షతో పాటు జరిమానా వేసే అవకాశం ఉందని , జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో కార్యదర్శిగౌరిశెట్టి విశ్వనాథం, వి. ప్రకాష్, విజయ్ హన్మంతరెడ్డి యాకుబ్ తదితర ప్రతినిధులు ప్రతివారం కార్యాలయంలో నిర్వహిస్తున్న కౌన్సిలింగ్‌లో తల్లిదండ్రుల విచారణ కేసులను పరిష్కరిస్తున్నామని ట్రిబ్యునల్ డివిజనల్ అధికారి మధుసూదన్ తెలిపారు.

## కన్నుల పండువగా లక్ష్మి వెంకటేశుని కల్యాణం

### పాల్గొన్న బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

ప్రజాపక్షం / మల్లాపూర్ : రాఘవపేట గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో లక్ష్మి వెంకటేశుని కళ్యాణ మహోత్సవాన్ని బుధవారం అత్యంత కన్నుల పండుగగా జరిపించారు. కాగా మూడు రోజుల పాటు స్వామివారి ఉత్సవ మూర్తులను గ్రామంలోని ప్రధాన వీధుల గుండా పల్లకీ సేవలో ఊరేగింపు చేపట్టి బుధవారం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మండపంలో కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సతీసమేతంగా స్వామి వారి కళ్యాణానికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించి స్వామివారి కళ్యాణాన్ని చేతుల మీదుగా జరిపించారు. కాగా ఈ కళ్యాణానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నిజామాబాద్ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, స్థానిక ఎమ్మెల్యే డా. సంజయ్, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత, మాజీ మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డిలు హజరై కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కళ్యాణాన్ని తిలకించి భక్తులకు మహాఅన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సరోజన ఆదిరెడ్డి, జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపిపి నగేష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి దేవర సురేష్ రావు, తాజా మాజీ సర్పంచ్ నత్తి లావణ్య నర్సయ్య, నాయకులు డీలర్ మల్లయ్య, సిద్దయ్య, రామ గౌడ్, న్యామతాబాద్ రాజు, దేశెట్టి నగేష్, బిఆర్ఎస్ నాయకులు, భక్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్ష కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

ప్రజాపక్షం/కోరుట్ల: పదవ రతగతి పరీక్షల కేంద్రాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని పరీక్షలు రాసే విద్యార్థులు పరీక్ష కేంద్రాలలో త్రాగునీరు సదుపాయం కల్పించాలని ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాడవేని సునీల్ కోరారు. రూంలలో పరిశుభ్రత పాటించి విద్యార్థులకు తగు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని పాఠశాల యజమన్యానాలను కోరారు.

## గాలికుంటూ వ్యాధికి టీకాలు తప్పనిసరి : వైద్యులు సాగర్

ప్రజాపక్షం/ఆసిఫాబాద్ ప్రతినిధి : పశువులకు గాలి కుంటూ వ్యాధులు రాకుండా టీకాలు తప్పకుండ తీసుకోవాలని వైద్యులు సాగర్ అన్నారు. బుధవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని దుర్గాపూర్, అమీన్‌గూడ, గొండగూడ గ్రామాల్లో ఆవులకు, గేదెలకు ఉచ్చితంగా గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని పశు పోషకులకు పశు సంరక్షణపై ఎలాంటి సందేహాలు ఉన్న తమని సంప్రదించాలని, పశు రక్షణకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామంలో మొత్తం 214 పశువులకు టీకాలు వేశామని, రైతులు ఈ అవకాశంను సద్వినియోగించుకొని పశువులకు ఉచితంగా అందిస్తున్న టీకాలను వేయించాలని సూచించారు.



## విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని రంగంపల్లి గ్రామ సమీపంలో పాత బడిన ఇళ్ళు తొలగించే సమయంలో ప్రమాదవ శాత్తు విద్యుత్ షాక్ కు గురై ఒళ్ళపు ఉపేందర్ (23) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు పెద్దపల్లి రూరల్ ఎస్సై మల్లేశం తెలిపారు.మృతుడు శాంతినగర్ చెందిన వాడని, మొత్తానికి భార్య, కూతురు ఉన్నారని, మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



## విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం



ప్రజాపక్షం/కాగజ్ నగర్ : కాగజ్ నగర్ పట్టణంలోని కాపువాడ ఆర్‌ఆర్‌ఒ కాలనీలో బుధవారం నూతనంగా నిర్మించిన శ్రీ ఎల్లమ్మ రేణుకామాత, నల్ల పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లమ్మ, రేణుకామాత, నల్ల పోచమ్మ తల్లుల కృప వలన సిర్పూర్ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌లు పరిశీలించిన సిఐ

ప్రజాపక్షం /ముత్తారం : ముత్తారం మండలంలోని ఓడేడు, ముత్తారం, అడవి శ్రీరాంపూర్ గ్రామాల్లోని పోలింగ్ బూత్ కేంద్రాలను మంథని సిఐ వెంకటేశ్వర్లు స్థానిక ముత్తారం ఎస్సై మధుసూదన్ రావు తో కలిసి పరిశీలించారు. పోలింగ్ జరిగే కేంద్రాల్లో సరైన వసతులు ఉన్నాయా లేవా అనే కోణంలో పరిశీలించారు. పోలింగ్ రూముల్లో విద్యుత్తు సౌకర్యాలు పరిసర ప్రాంతాలు పరిశీలించి ఎన్నికలు జరిగే సమయానికి అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. వారి వెంట ముత్తారం పోలీస్ సిబ్బంది ఉన్నారు.